వినాయక చవితి

వినాయక చవితి వచ్చింది
మట్టి గణేశుని చేయండి
మంచి రంగులు పూయండి
పర్యావరణం కాపాడండి

మట్టి విగ్రహం పూజించండి
గణేశుడు మొక్కినట్లుగా
అమ్మనాన్నకు మొక్కండి
పెద్దలపట్ల భక్తి చూపండి

ఏనుగు ముఖము చిహ్నంగా
జంతువులను ప్రేమించండి
అన్న దానం చేయండి
నిరుపేదలకు పంచండి

రంగులు అమ్మే రహీం
డప్పులు కొట్టె దానయ్య
అందరు ఒకటని చాటండి
కలిసి మెలిసి జీవించండి

రంగుల వసంతమాడండి
ఆనందంలో తేలండి
అందరు జాగ్రత్తగుండండి
గణేశ్ మహరాజ్ కీ జై కొట్టండి

- ఆవుల చక్రపాణి యాదవ్, 99633 50973.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

__nt

Z__br__

__llig__tor

J__m

V__n

C__ndl__

__gg

Y__rn

నేను గీసిన బొమ్మ



జి. వెంకట చంద్ర కిరణ్
6వ తరగతి,
రెయిన్‌బో స్కూల్,
నెల్లూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆపద వేళ అందిద్దాం, ఆసరా!

సుదర్శన్‌కి రాత్రంతా నిద్ర పట్టలేదు. వినాయక చవితికి ఒక్క రోజే ఉంది. నిర్వహణ బాధ్యత అంతా తన మీదే ఉంది. పండక్కి పది రోజుల ముందు నుండే చందాలు వసూలు చేసిన గజానన బృందం ఆ వీధిలో అందరికంటే పెద్ద గణపతిని తీసుకురావాలని సమాయత్తమవుతోంది. పండగ తొమ్మిది రోజులూ ఏయే కార్యక్రమాలు చేయాలి, ఏయే పిండి వంటలు చేయించాలి. అన్న సంతర్పణకి ఎంత ఖర్చు చేయాలి, లడ్డు వేలం పాట రోజు ఎవరెవరిని పిలవాలి? వీటి మీద కూడా సమావేశాలు జరిపి, నిర్ణయాలు చేశారు.

అయితే పండక్కి రెండు రోజుల ముందు పెద్ద గాలివాన. గాలివానకి చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. పట్టపగలే చిమ్మచీకట్లు ఆవరించాయి. ఏకధాటిగా ఒకటే వాన కురవడంతో పక్కనే పల్లంలో ఉన్న కాలనీల్లోకి పీకల్లోతు వర్షపునీరు చేరింది. పిల్లాపాపలతో వందల కుటుంబాలు రోడ్డు మీదకి వచ్చాయి. కట్టుబట్టలతో మిగిలామని బోరున విలపిస్తున్నారు కాలనీవాసులు. వాన వెలిసినా నీళ్లు పోలేదు. ఇంట్లో వస్తువులన్నీ బురదలో నానిపోయాయి. వేలాదిమంది జీవనాధారం కోల్పోయారు. సుదర్శన్ మదిలో ఇవన్నీ మెదిలాయి.

వాన వెలిసిన రోజు కాలనీవాసులకు సాయంగా కొంతమంది ఆహార ప్యాకెట్లు, పాలు, నీళ్లు సమకూర్చిపెట్టారు. అయితే అవి అందరికీ అందడం లేదు. పాల కోసం పిల్లలు ఏడుస్తున్నారు. నీళ్లు లేక పెద్దలు అగచాట్లు పడుతున్నారు. సకాలంలో భోజనం అందక పిల్లాపాపలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇవన్నీ సుదర్శన్ చూశాడు. ఈ విపత్కర పరిస్థితుల్లో కాలనీకి ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్లలో అంగరంగ వైభవంగా చవితి ఉత్సవాలు చేయడమా? అని అతడి మనసు పరిపరి విధాలుగా ఆలోచిస్తోంది.

తెల్లవారే వినాయకుని బొమ్మని తీసుకురావాలి. అందరికంటే విభిన్నంగా, ఆకర్షణీయంగా, పెద్దగా ఉండాలని బృంద సభ్యులతో చర్చలు జరిపి, రేపు ఉదయం బొమ్మల తయారీదారుల దగ్గరకి వెళ్దామని చెప్పి ఇంటికి బయల్దేరాడు సుదర్శన్. అప్పటికే రాత్రి బాగా పొద్దుపోయింది. అపార్ట్‌మెంట్ వీధిలోకి నెమ్మదిగా నడుచుకుంటూ వెళుతున్న సుదర్శన్ ఒకచోట ఆగిపోయాడు. వీధికి ఓ మూల కాలనీవాసుల కోసం ప్రభుత్వం తాత్కాలిక పునరావాసం కల్పించింది. డేరాలు కట్టిన ఆ ప్రదేశంలో చలికి తట్టుకునే వీలులేక పిల్లలు, పెద్దలు మునగదీసుకుని పడుకున్నారు. ఇంకో నాలుగడుగులు వేసిన సుదర్శనానికి క్రీనీడలో చెరువులా మారిపోయిన కాలనీ కనిపించింది. ఆ నీళ్లల్లో కొట్టుకొచ్చిన చెత్త ఇళ్ల ముందుకు చేరింది. కాస్తంతా గాలి వేస్తే, ఆ దుర్గంధం కూడా నాసికపుటాలకి చేరుతోంది.

ఇదంతా చూసి, సుదర్శన్ ఆలోచనల్లో పడ్డాడు. 'ఈ బస్తీ వాసులంతా ఏ రోజుకారోజు పని చేసుకుని పొట్ట నింపుకునేవాళ్లే. ఈ వరదల వల్ల సర్వస్వం కోల్పోయారు. కొద్దో గొప్పో దాచుకున్న పప్పు, ఉప్పు, బియ్యం బురదలో కలిసిపోయాయి. పసి పిల్లలకు పాలు లేవు, నీళ్లు లేవు. చదువుకునే పిల్లల పుస్తకాలన్నీ నీళ్లల్లో నానిపోయాయి. ఒకపక్క వీరు ఇంత కష్టంలో ఉంటే సాటి మనుషులుగా మేము మాత్రం ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలా?' అనుకుంటూ ఇల్లు చేరాడు. ఆ రాత్రంతా అతనికి సరిగ్గా నిద్ర పట్టలేదు. బాగా ఆలోచించాడు.

'పండక్కి వసూలు చేసిన డబ్బు తన దగ్గరే ఉంది. దాంతో, పది రోజుల వరకు బస్తీ వాసులకు అన్నం పెట్టొచ్చు. విగ్రహానికని ఉంచిన డబ్బుతో కొన్ని కుటుంబాలకు నిత్యావసరాలు ఇవ్వొచ్చు. పిల్లలకు పుస్తకాలు కొనిపెట్టొచ్చు. తోపుడు బండ్లు, రిక్షా బండ్లు పాడైపోయిన వాళ్లకి మరమ్మతు ఖర్చులు ఇవ్వొచ్చు. వరద తర్వాత ప్రబలే వ్యాధుల నివారణకై పారిశుధ్య పనులు చేయించొచ్చు. మానవసేవే కదా మాధవసేవ' అనుకున్నాడు. ఎలాగైనా తమ బృంద సభ్యులని ఒప్పించి వసూలైన మొత్తాన్ని బస్తీ వాసులకు సహాయపడేలా ఉపయోగించాలి అనుకున్నాడు. ఆ తరువాతే అతడికి నిద్ర పట్టింది.

సరిగ్గా సుదర్శన్ లాగానే ఆలోచిస్తున్న వాళ్లు మనలో చాలామంది ఉన్నారు. ఇప్పుడు బెజవాడ వరద ముప్పుతో కకావికలమైపోయింది. బుడమేరు వంతెన నుంచి నున్న వరకు ప్రతి ఒక్కరూ తీరని వేదనలో ఉన్నారు. బురద మేటలో సర్వస్వం కోల్పోయారు. అన్నీ కోల్పోయి జీవచ్ఛవాల్లా ఎంతోమంది కాలం వెల్లదీయాలి. నీళ్లు పోయినా వాళ్ల కన్నీళ్లు మాత్రం ఇంకవు. వాళ్లకి తిండి, బట్ట, డబ్బు కంటే ముందు, మేమున్నామని ధైర్యమిచ్చే బలగం కావాలి. రూ.లక్షలు, రూ.కోట్లు విరాళాలు ఇస్తున్న చేతులకు తోడు, మన వంతుగా కాసింత సాయమైనా చేయాలి. పండగ ఖర్చులో కొంతైనా తగ్గించుకుని, ఆపదలో ఉన్న వాళ్లకి అండగా నిలబడాలి.

ఇప్పటికే చాలామంది సామాజిక మాధ్యమాల్లో ఈ విధంగా తమ అభిప్రాయాలను వెల్లడించి, కలిసి వచ్చేవారితో కలిసి కార్యాచరణ చేపడుతున్నారు. "ఆ ఏడాది మా అపార్టుమెంటులో చవితి ఉత్సవం ఒకరోజే సాధారణంగా జరుపుకొని, విరాళాలను వరద బాధితుల కోసం పంపిస్తున్నాం." అని కెఎస్ నారాయణ అనే రిటైర్డు టీచరు తన ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు పెట్టారు.

"ఈసారికి మన విరాళాలను వరద బాధితులను ఆదుకునే సంస్థలకు అందజేద్దాం. ఆ విధంగా పండగ పరమార్థాన్ని నెరవేర్చుదాం." అని విఎస్ అడ్డూరి పోస్టు పెట్టారు. దానికి అనుకూలంగా చాలామంది స్పందిస్తున్నారు.

కొత్త వంతెన సీతారామపురంలో ప్రతి ఏడాది ఘనంగా వినాయక ఉత్సవం చేసే ఓ మిత్రబృందం ఈ ఏడాది ఖర్చు తగ్గించుకుని, వరద బాధితులకు అన్నసంతర్పణ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సంగతి వాంబే కాలనీ నివాసితుడు ప్రసన్నకుమార్ చెప్పారు. 'మేమంతా వరదలో చిక్కుకుపోయాం. ఇంకా బయటికి రాలేదు. అందుకే మా స్నేహితులు ఈ నిర్ణయం తీసుకున్నారు' అన్నారు.

పండగంటే పదిమందీ సంతోషంగా ఉండడం. ఈ పండగ వేళ ఆ సంతోషం అందరికీ పంచుదాం. ప్రకృతి విపత్తులను మనం పూర్తిగా నివారించలేకపోవొచ్చు. కానీ, ఆ విపత్తు కారణంగా నష్టపోయిన కుటుంబాలను తిరిగి నిలబెట్టవొచ్చు. ఆర్థికంగా, హార్థికంగా సహాయపడ్డం ద్వారా తగిన బలాన్ని అందివ్వవొచ్చు.

బడి పిల్లలకు సాయంగా ...

మహానాడు, తాడేపల్లిలో ఓ ఇంటి ముందు స్కూలు పిల్లల పుస్తకాలు ఇలా ఆరబెట్టి ఉన్నాయి. బురద కొట్టుకుపోయిన పుస్తకాలను పాపం ఆ అమాయకపు పిల్లలు నీళ్లతో కడిగినట్లున్నారు. అక్కడక్కడా కాగితాలు చిరిగిపోయి ఉన్నాయి. పిల్లలకు ఎంత కష్టం వచ్చింది. రెండురోజుల్లో స్కూళ్లు తెరుస్తారు. పుస్తకాలేమో పనికిరాకుండా పోయాయి. ఇప్పుడెలా? అన్న బాధ వాళ్లని మానసికంగా ఎంత కుంగదీస్తుంది. ఈ పిల్లలకు సాయంగా మనమేమీ లక్షల రూపాయలు ఖర్చు పెట్టక్కర్లేదు. వందలు, వేల రూపాయల్లోనే ఆ పిల్లలకు సాయం చేయొచ్చు. వాళ్ల ముఖాల్లో సంతోషం నింపొచ్చు.

హైజంప్‌లో ప్రవీణ్‌కు పసిడి

- భారత్ ఖాతాలో 26వ పతకం
- ముగింపు వేడుకల ఫ్లాగ్ బేరర్లుగా హర్వీందర్, ప్రీతి పాల్

పారిస్: పారాఒలింపిక్స్ భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. హైజంప్ విభాగంలో ప్రవీణ్ కుమార్ పసిడి పండించాడు. దీంతో 2024 పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 26కు పెరిగింది. ఇక ముగింపు వేడుకల్లో భారత పతకధారులుగా హర్వీందర్ సింగ్(ఆర్చరీ), ప్రీతి పాల్(రన్నింగ్) ఎంపికయ్యారు. ఈ విషయాన్ని 'చెఫ్ ది మిషన్' అధ్యక్షులు సత్య ప్రకాశ్ సాంగ్వాన్ శుక్రవారం వెల్లడించాడు. పారా ఒలింపిక్స్ హర్వీందర్ ఆర్చరీలో స్వర్ణంతో చరిత్ర సృష్టించగా.. అథ్లెటిక్స్‌లో ప్రీతి రెండు కాంస్యాలతో మెరిసింది. పారా ఒలింపిక్స్‌లో ప్రీతి పాల్ అథ్లెటిక్స్‌లో దేశానికి తొలి పతకం అందించింది. తొలుత 100మీ. పరుగులో తొలి కాంస్య పతకం సాధించగా.. ఆ తర్వాత 200మీ, పరుగులోనూ మరో కాంస్యం కొల్లగొట్టింది. దీంతో, ఒకే పారా ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా ప్రీతి చరిత్ర సృష్టించింది. ఇక హర్వీందర్... ఆర్చరీలో భారత్‌కు తొలి బంగారు పతకాన్ని అందించాడు. టోక్యోలో కాంస్యంతో సరిపెట్టుకున్న హర్వీందర్ చెక్కు చెదరని గురితో పసిడి వెలుగులు విరజిమ్మాడు.

హైజంప్‌లో ప్రవీణ్‌కు పసిడి..

పురుషుల హైజంప్‌లో ప్రవీణ్ కుమార్ స్వర్ణంతో మెరిశాడు. శుక్రవారం జరిగిన టి64 హైజంప్ ఫైనల్లో ప్రవీణ్ కుమార్ 2.08మీటర్ల ఎత్తు జంప్ చేసి పసిడి పతకం నెగ్గాడు. ఈ సీజన్‌లో ఇదే అత్యుత్తమ హైజంప్ రికార్డు కావడం విశేషం. ఇక పారా ఒలింపిక్స్‌లో ప్రవీణ్‌కు ఇది వరుసగా రెండో పతకం. 2021 టోక్యో పారా ఒలింపిక్స్‌లో ప్రవీణ్ రజతంతో మెరిసాడు. పారా ఒలింపిక్స్ చరిత్రలో హైజంప్ విభాగంలో భారత్‌కు స్వర్ణం అందించిన రెండో అథ్లెట్ ప్రవీణ్ మాత్రమే. అంతకుముందు మరియప్పన్ తంగవేలు పసిడి నెగ్గాడు. ఈ పారా ఒలింపిక్స్ హైజంప్ టి-63 విభాగంలో శరద్ కుమార్ రజతం (1.88 మీటర్లు), తంగవేలు మరియప్పన్ కాంస్యం (1.85 మీటర్లు) సాధించారు. దీంతో భారత పతకాల సంఖ్య 26కు చేరింది. ఇందులో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్య పతకాలున్నాయి.

ఫైనల్‌కు జెస్సికా, సబలెంక

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంక ప్రవేశించారు. శుక్రవారం జరిగిన తొలి సెమీస్‌లో జెస్సికా.. 1-6 6-4 6-2 తేడాతో కరోలినా ముచోవ్‌పై విజయం సాధించింది. ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లోకి జెస్సికా చేరడం ఇదే తొలిసారి. ఫెవరేట్‌గా బరిలోకి దిగిన జెస్సికా.. సెమీస్‌లో తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. తొలి సెట్‌ను కోల్పోయిన జెస్సికా.. ఆ తర్వాత తన పవర్ గేమ్‌తో ఆకట్టుకుంది. ఫైనల్లో రెండో సీడ్ ప్లేయర్ సబలెంకాతో జెస్సికా తలపడనున్నది. మరో వైపు సబలెంకాకు మాత్రం యూఎస్ ఓపెన్ ఫైనల్లోకి వరుసగా రెండోసారి ప్రవేశించింది. సెమీస్‌లో అమెరికా ప్లేయర్ ఎమ్మా నవరోపై 6-3, 7-6 తేడాతో 2వ సీడ్ సబలెంకా విజయం నమోదు చేసింది. సెరీనా విలియమ్స్ తర్వాత వరుసగా రెండుసారి యుఎస్ ఓపెన్ ఫైనల్లోకి ప్రవేశించిన మరో క్రీడాకారిణి సబలెంక మాత్రమే. ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్ టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్-డ్రాపర్(బ్రిటన్) 12వ సీడ్, ఫ్రిట్జ్, 20వ సీడ్ టఫీల మధ్య జరగనుంది.

ఇటలీ జంటకు మిక్స్‌డ్ టైటిల్..

ఇటలీకి చెందిన సారా ఎర్రాని-ఆండ్రేవా వవ్వాస్సోరి జంటకు యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మిక్స్‌డ్ టైటిల్ సాధించారు. శుక్రవారం జరిగిన ఫైనల్లో వీరు 7-6(7-0), 7-5తో అమెరికాకు చెందిన టేలర్-డొనాల్డ్ జంటను చిత్తుచేశారు. ఇటలీ జంటకు ఇది 5వ డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్. పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడిన ప్రతి టోర్నమెంట్‌లోనూ ఈ జంట విజేతగా నిలిచింది.

నందమూరి మోక్షజ్ఞ తెరంగ్రేటం

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం ఖరారైంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. శుక్రవారం మోక్షజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మించనున్నారు. బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని నందమూరి ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించనున్నారు. రెండు రోజుల క్రితం ఓ సింహం తన పిల్లను ఎత్తుకొని చూపుతోన్న ఫొటోను ప్రశాంత్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సింబా ఈజ్ కమింగ్' అనే హ్యాష్‌ట్యాగ్ పెట్టి 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది' అని కూడా రాశారు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో, వినోదాత్మక కథనంతో పురాణాల ఆధారంగా ఈ చిత్రం రూపొందించబడుతోంది. ఇప్పటికే మోక్షజ్ఞ తన అరంగేట్రం కోసం శిక్షణ పొందాడు.

'మంగంపేట' ఫస్ట్‌లుక్, గ్లింప్స్ విడుదల

చంద్రహాస్ కె, అంకిత సాహా జంటగా భాస్కర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై గుంటక శ్రీనివాసరెడ్డి నిర్మించిన చిత్రం 'మంగంపేట'. గౌతంరెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి శ్రీహరి చెన్నం, రాజేంద్ర పోరంకి సహ నిర్మాతలుగా మానస్ చెరుకూరి, ప్రముఖ్ కొలుపోటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. తాజాగాఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ని విజువల్ ట్రీట్ గ్లింప్స్‌తో వదిలారు. 'ఈశ్వర్... 20 ఏళ్లు అయిందిరా.. ఊరిని చూడాలనిపిస్తుందరి. చూపిస్తావా?', 'కొన్ని రోజులు ఆగమ్మా... ఊరినిండా రాక్షసులే ఉన్నారు. వాళ్లను చంపి.. ఊరిని చూపిస్తానన్మమ్మా...', 'చంపాల్సింది రాక్షసుల్ని కాదు.. రావణుడ్ని...' ఇలాంటి సంభాషణలతో చూపించిన విజువల్స్, చంద్రహాస్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకున్నాయి.

రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డ బ్యాటర్లు

- ఇండియా డి - 206/8
- మనవ్‌కు ఐదు వికెట్లు
- అర్ధసెంచరీలో రాణించిన శ్రేయస్, పడిక్కిల్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో జరుగుతున్న ఇండియా సి, డి మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. ఇరు జట్ల బౌలర్లు రాణిస్తుండడంతో భారీస్కోర్లు నమోదు కాలేదు. శుక్రవారం రెండోరోజు ఇండియా-డి రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. దీంతో ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యతలో ఉంది. ఇండియా-సి లెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ ఐదు వికెట్లు తీసి.. ఇండియా-డిని కట్టడి చేశాడు. అతడు 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకోగా.. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లతో రాణించాడు. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(54), దేవదత్ పడిక్కిల్(56) అర్ధ సెంచరీలతో రాణించారు.

ఇండియా-సికి స్వల్ప ఆధిక్యత

ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా-సి జట్టు 48.3 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగతా ఆరు వికెట్లను ఇండియా-సి జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్(72) అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఇండియా-డి బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్ 2, అర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

అనంతపురంలో జరుగుతున్న ఇండియా-సి, డి మ్యాచ్

ఇండియా-బి 321ఆలౌట్

బెంగళూరు వేదికగా జరుగుతున్న మరో మ్యాచ్‌లో ఇండియా-బి తొలి ఇన్నింగ్స్‌లో 321పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా-ఎ రెండోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 134పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 187 పరుగుల వెనుకంజలో ఉంది. కేఎల్ రాహుల్ (23), రియాన్ పరాగ్ (27) క్రీజులో ఉన్నారు. ఓవర్‌నైట్ 7వికెట్ల నష్టానికి 202 పరుగులతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఇండియా-బి మరో 119 పరుగులు జోడించి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. ముషీర్ ఖాన్ 181 పరుగులతో రాణించాడు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ ఆఫీసు: 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్ఫినైట్ బిజెస్, బిజెస్ మెయిన్ రోడ్డు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400 051.
నమోదిత కార్యాలయం: చేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లీ హైరోడ్, మదురావోయల్, చెన్నై-600 095.

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ వేలం విక్రయ నోటీసు.
ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తులను **ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)** యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది. క్రింద పేర్కొన్న తేదీ మరియు సమయంలో "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడును. రియలైజేషన్ తేది వరకు క్రింద పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఇక్కడ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి ఎస్ఎమ్‌హెచ్‌ఎఫ్‌సి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/ ఎల్ఎఎన్	ఆస్తి వివరణ	రిజర్వు ధర / ధరావత్తు	ఇ-వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి సమర్పణ తేది
1.	ఎల్ఎఎన్ నం.: 605939210920119 1. రాజు లంక, తండ్రి. లంక సత్యనారాయణ, 2. లంక అరుణ, 3. శ్రీ అంబిక రెస్టారెంట్	షెడ్యూల్-ఎ : తూర్పు గోదావరి, పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధి మరియు తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ పిడింగొయ్యి గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.430, బేరింగ్ ప్లాట్ నం.15, ఆస్తి మొత్తం కొలిచే ఏరియా 361 చ.గ.లు. (విస్తీర్ణం ఎ.లు. 0.85 సెంట్లు. బయట మొత్తం విస్తీర్ణం ఎ.లు. 1.15 సెంట్లు) మరియు మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు : 33-0 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నం.14, ఉత్తరం : ఆర్ఎస్.నం.430 స్థలం, దక్షిణం : 15-0 అ.లు. వెడల్పు రోడ్డు. అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా కొలిచే పరిధి 15 చ.గ.లు. లేదా 12.54 చ.మీ.లు. మొత్తం బయట విస్తీర్ణం 361 చ.గ.లు. లేదా 301.83 చ.మీ.లు. తో అన్ని సౌలభ్య హక్కులు మరియు మొదలైనవి. షెడ్యూల్-బి : పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ లో పిడింగొయ్యి "అలేళ్ళు గ్రాండ్"లోని నాలుగవ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నం.4 స్టిల్ట్ గ్రౌండ్ ఫ్లోర్+ 2 అప్పర్ ఫ్లోర్లు మల్టీ స్టోరెడ్ అపార్టుమెంట్లతో ఫ్లింత్ ఏరియా కలిగి ఉన్న 850 చ.అ.లు. (ఈ ఫ్లాట్ యొక్క కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ప్రదేశంతో సహా) క్రింది విధమైన హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నం.ఎఫ్-3, పడమర : కామన్ కారిడార్. పై సరిహద్దుల నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నం.1 తో తలుపులు, కిటికీలు పేర్కొన్న ఫ్లాట్ తో పాటు మెట్లకేస్ యొక్క వినియోగ హక్కులు, నీరు మరియు డ్రైనేజి పైపులు మొదలైన వాటితో పాటు ఇతర ఫ్లాట్ యజమానులు.	Rs. 8,40,000/- Rs. 84,000/-	26.09.2024 at 11.00 AM to 01.00 PM	25.09.2024

అమ్మకం యొక్క షరతులు మరియు నిబంధనల వివరాలు ఇక్కడ క్రింద మరియు అందించిన మా/క్రింది విధమైన లింక్ వద్ద సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్/ వెబ్‌సైట్ చిరునామా (https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf) వివరాలు కూడా. ఉద్దేశించిన బిడ్డర్లు ఇక్కడ కూడా సంప్రదించవచ్చు : కానూరి ఉమా శంకర్, అతని మొబైల్ నం.: 9848102052, ఇ మెయిల్ : kaanoori.shankar@grihashakti.com, శ్రీ.నీలోయ్ దే అతని మొబైల్ నం.: 9920697801, ఇ మెయిల్ : Niloy.Dey@grihashakti.com
ప్రదేశం: తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది: 06.09.2024

సం/- అధీకృత అధికారి,
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

Mahindra FINANCE
నమోదిత కార్యాలయం : గేట్‌వే భవనం, అపోలో బందర్, ముంబై - 400 001
కార్పొరేట్ కార్యాలయం : బి వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమితి భవనం, సుందర్ బాగ్ లేన్, కమ